గ్రామాభివృద్ధికి ప్రణాళిక

వాంకిడి, జనవరి 20 : గ్రామాభివృద్ధికి ప్రణాళిక రూపొందించినట్లు వాంకిడి సర్పంచ్ బండే తుకారాం తెలిపారు. జీడీపీ గ్రామపంచాయతీ నిధుల ముందస్తు ప్రణాళికలో భాగంగా శనివారం సర్పంచ్ అధ్యక్షతన నిర్వహించి గ్రామసభలో 2024–25లో చేపట్టే పనులపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పవన్ సాయి, పంచాయతీ కార్యదర్శి శివకుమార్, వార్డుసభ్యులు వివిధ శాఖల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

22న మాంసం, మద్యం దుకాణాలు బంద్ చేయాలి

బెజ్జూర్, జనవరి 20 : అయోధ్యలో ఈనెల 22న శ్రీరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ నిర్వహించనున్న సందర్భంగా ఆరోజున (22 జనవరి సోమవారం) మండలంలోని వైన్ షాపు, బెల్టు షాపులతో పాటు మాంసం దుకాణాలను బంద్ చేయాలని ఎంపీటీసీ ఫర్వీన్ సుల్తానా అన్నారు. ఈసందర్భంగా శనివారం ఆమె తహసీల్దారు భూమేశ్వర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు జావీద్ అలీఖాన్, యువకులు పాల్గొన్నారు.

రోడ్డుకు మరమ్మతులు

బెజ్జూర్, జనవరి 20 : బెజ్జూర్ – డబ్బా ఆర్‌అండ్‌బీ రోడ్డుపై గుంతలు ఏర్పడి వాహనదారులు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో శనివారం ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు రోడ్డుకు మరమ్మతులు చేపట్టారు. ఈ సందర్భంగా రెబ్బెన పొలిమేర నుంచి కొత్తగూడ గ్రామ పొలిమేర వరకు 4 కీ.మీల పొడవునా రోడ్డుపై గుంతల్లో మొరం పోయించి చదును చేశారు. అటవీ అనుమతులు రాగానే బీటీ రోడ్డు వేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. పాల్వాయి శ్రావన్ రావు, మాజీ సర్పంచ్ వెంకటేశ్, ఉప సర్పంచ్ పేట శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎడ్లబండ్ల పరుగు పందేల విజేత వెంకటేశ్



బాబాసాగర్‌లో ఎడ్ల బండ్ల పోటీలను ప్రారంభిస్తున్న నాయకులు

పరిగెడుతున్న ఎడ్ల బండి

చింతలమానేపల్లి, జనవరి 20 : బాబాపూర్ గ్రామంలో శనివారం నిర్వహించిన సిర్పూర్ నియోజకవర్గ స్థాయి ఎడ్ల బండ్ల పరుగు పందేల పోటీల్లో చింతలమానేపల్లికి చెందిన మెంత్యాల వెంకటేశ్ విజేతగా నిలువగా, ముదిరాజ్ యాదవ్ రెండో స్థానంలో నిలిచారు. జడ్పీటీసీ మాజీ సభ్యుడు పాల్వాయి సుధాకర్‌రావు ముఖ్య అతిథిగా హాజరై పోటీలను తిలకించారు. మొత్తం 26 జతలు పాల్గొన్నాయి. మొదటి బహుమతిగా రూ.30,116, రెండో బహుమతి రూ. 15,116 అందజేశారు. సుమారు 2 వేల మంది తరలివచ్చి పోటీలను తిలకించారు. ఏఎస్ఐ యాదవ్ బందోబస్తు నిర్వహించారు. ఓ ఎడ్లబండి అదుపు తప్పి పోటీలు వీక్షించేందుకు వచ్చిన బాబాపూర్‌కు చెందిన దిలీప్‌కు స్వల్ప గాయాలయ్యాయి. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు కత్తెర్ల సుశీల, చౌదరి నానయ్య, ఎంపీటీసీ జాబరి రాజన్న, డైరెక్టర్లు డుబ్బుల మహేశ్, నాగపురి మహేశ్, ఎల్ములే మల్లయ్య, భీమన్న, చౌదరి నవీన్, శ్రావణ్ పాల్గొన్నారు.

పోలింగ్ బూత్‌లను సందర్శించిన ఆర్డీవో

వాంకిడి: ఓటరు జాబితాను పరిశీలిస్తున్న ఆర్డీవో సురేశ్,తహసీల్దార్ రహీమొద్దీన్

వాంకిడి, జనవరి 20: మండల కేంద్రంతో పాటు మండలంలోని బంబార, జైత్‌పూర్, బెండార గ్రామాల్లోని పోలింగ్ బూత్‌లను శనివారం ఆర్డీవో కదం సురేశ్, వాంకిడి తహసీల్దార్ రహీమొద్దీన్‌తో కలిసి సందర్శించారు. ఓటరు జాబితా సవరణలో భాగంగా బీఎల్వోల పని తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 1జనవరి నాటికి 18 సంవత్సరాలు నిండిన వారు ఓటు నమోదు చేసుకోవాలని తెలిపారు.అలాగే శనివారం ఓటు నమోదు చేసుకొనే వారి నుంచి స్వీకరిస్తున్న దరఖాస్తులను పరిశీలించారు. 18ఏళ్లు నిండిన యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీవో సూచించారు. ఈ కార్యక్రమంలోఅర్ఐలు మాజీద్, ప్రమీల,బీఎల్వోలు ఉన్నారు.

- **ఓటు నమోదును సద్వినియోగించుకోవాలి**

పెంచికల్‌పేట్, జనవరి20 : ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగించుకోవాలని తహసీల్దార్ వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం బొంబాయిగూడ ప్రత్యేక ఓటర్ నమోదు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నూతన ఓటు నమోదు,సవరణ,మార్పులు చేర్పులు మరో అవకాశం ఉన్నందున 18 సంవత్సరాల పైబడిన వారు తమ గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. సంబంధిత ఫారాలు బీఎల్వోల వద్ద అందుబాటులో ఉన్నట్లు సూచించారు. ఆర్ఐసురేశ్,అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

- **జైనూర్‌లో..**

జైనూర్ జనవరి 20: మండలంలోని పలు కాలనీల్లో శనివారం ఓటర్ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ప్రజల ఈ అవకాశాన్ని సద్వినియోగించుకొని ఓటు నమోదు చేసుకోవాలని సూచించారు. ఆర్ఐ వాగ్మారే సుధాకర్ అన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎలాంటి సమస్యనైనా ధైర్యంగా ఎదుర్కోవాలి

- **కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు**

ఆసిఫాబాద్ : అవగాహన సదస్సులో మాట్లాడుతున్న కలెక్టర్ హేమంత్

ఆసిఫాబాద్, జనవరి 20 : బాలికలు, మహిళలు, ఉద్యోగినులు ఎలాంటి సమస్యనైనా ధైర్యంగా ఎదుర్కోనేందుకు సిద్ధంగా ఉండాలని కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో బాలికలు, మహిళలు ఎదుర్కొంటు న్న లైంగిక వేధింపులపై నిర్వహించిన స్మార్ట్ యోధా మహిళా స్వశక్తి కార్యక్రమంలో ఆదిలాబాద్ మహిళా స్వశక్తి సమన్వయకర్త మాధవితో కలిసి అధికారులకు విద్యార్థులకు, మహిళలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. బాలికలు, విద్యార్థిను లు, ఉద్యోగినులు, మహిళలు తమ నిత్యజీవితంలో ఎన్నో రకాలైన లైంగిక వేధింపులు, లైంగికదాడులు, వరకట్న వేధింపులకు గురవుతున్నారని, ఉద్యోగులు తాము పనిచేసే కార్యాలయాల్లో పై అధికారుల వేధింపులకు గురవుతున్నారన్నారు. ప్రతి బాలిక, విద్యార్థిని, ఉద్యోగిని, మహిళ గుండె నిబ్బరంతో ఉండి ఎలాంటి పరిణామాలనైనా మనోధైర్యంతో ఎదుర్కొనే విధంగా సన్నద్ధమవ్వాలని, ప్రతి మహిళా ఓ సైనికురాలిగా ఎదగాలని సూచించారు. సమాజంలో బాలికలు, మహిళలు, ఉద్యోగినులు తమ దైనందిత జీవితంలో ఎదుర్కొంటున్న లైంగిక వేధింపులపై కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం–ఆసిఫాబాద్ విద్యార్థులకు లఘు చిత్రాన్ని ప్రదర్శించారు. అనంతరం స్వయం సహాయక సంఘాల మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎదుర్కొనే చర్యలపై వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సావిత్రి, జిల్లా విద్యాధికారి అశోక్, ఉద్యోగులు, షి టీం సభ్యులు, విద్యార్థినులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



టాస్క్‌ఫోర్స్ అధికారులు స్వాధీనం చేసుకున్న పీడీఎస్ బియ్యం

బియ్యం పట్టివేత

కాగజ్‌నగర్ ఎస్పీఎం కాలనీ, జనవరి 20: కాగజ్‌నగర్ మండలంలోని వంజిరి గ్రామ సమీపంలో అక్రమంగా మహారాష్ట్రకు తరలిస్తున్న పీడీఎస్ బియ్యాన్ని శనివారం పట్టుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ సీఐ రాణాప్రతాప్ తెలిపారు. మంచిర్యాల జిల్లా నుంచి మహారాష్ట్రకు తరలిస్తున్న 4 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు స్పష్టం చేశారు. మంచిర్యాల జిల్లాలోని బెల్లంపల్లి మండలం అంబేద్కర్‌నగర్ ఏరియాకు చెందిన సాంబమూర్తికి సంబంధించిన ట్రాలీ ఆటో టీఎస్19టీ4432 వాహనంలో పీడీఎస్ బియ్యం తరలించినట్లు పేర్కొన్నారు. బియ్యం తరలించిన వాహనంతో పాటు బియ్యాన్ని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ టాస్కులో ఎస్ఐ సందీప్ కుమార్, సిబ్బంది మధు, రమేశ్, సంజీవ్ పాల్గొన్నారు.

సకాలంలో సమావేశానికి హాజరు కావాలి : కలెక్టర్

ఆసిఫాబాద్,జనవరి 20 : ఫొటో ఓటరు జాబితా సవరణ కార్యక్రమం–2024లో భాగంగా కుమ్రంభీం ఆసిఫాబాద్ , మంచిర్యాల, నిర్మల్ , ఆదిలాబాద్ జిల్లాలకు ఓటరు జాబితా పరిశీలకులుగా నియమించబడిన ప్రభుత్వ సంస్థలు, శాఖల ప్రత్యేక కార్యదర్శి బి. భారతి లక్‌పతి నాయక్ ఈ నెల 21న ఉదయం 10.30 గంటలకు మంచిర్యాల జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో నిర్వహించనున్న సమావేశానికి హాజరవుతున్నారని కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సమావేశానికి జిల్లాకు చెందిన ఎన్నికల అధికారులు, సహాయ ఎన్నికల అధికారులు, రిటర్నింగ్ అధికారులు, బూత్ స్థాయి అధికారులు తమ ప్రగతి నివేదికలతో సకాలంలో సమావేశానికి హాజరు కావాలని తెలిపారు.

వన్య ప్రాణులను వేటాడితే కఠిన చర్యలు

బెజ్జూర్ : బాధితులకు చెక్కులను అందజేస్తున్న అటవీ అధికారులు, ప్రజాప్రతినిధులు

బెజ్జూర్, జనవరి 20 : వన్య ప్రాణుల ద్వారా ఎలాంటి నష్టం వాటిల్లినా పరిహారం కోసం అటవీశాఖ అధికారులకు దరఖాస్తులు చేసుకోవాలని ఎఫ్ఎస్‌వోలు శ్రీనివాస్, మల్లికార్జున్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని రేంజ్ కార్యాలయంలో నష్టపరిహారం చెక్కులను బాధితులకు పంపిణీ చేసి మాట్లాడారు. ఇటీవల పులి దాడిలో పశువులు మృతి చెందిగా నష్టపరిహారం కోసం బాధితులు దరఖాస్తులు చేసకోగా వారికి పరిహారం డబ్బులు మంజూరైనట్లు అధికారులు పేర్కొన్నారు. గుర్లె మల్లేశ్‌కు 16 వేలు, మేకల శ్రీనివాస్‌కు 8 వేలు మంజూరు కాగా వాటిని బాధిత రైతులకు అందజేశారు. నష్టం వాటిల్లిన బాధితులు దరఖాస్తులు చేసకోవాలని సూచించారు. కానీ వన్య ప్రాణులు నష్టం చేకూరుస్తున్నాయని వాటికి ఉచ్చులు బిగించడం, వేటాడడం తదితర రకాలతో వన్య ప్రాణులను హతమార్చినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ అన్సార్ హుస్సేన్, ఎంపీటీసీ ఫర్వీన్ సుల్తానా, ఏఈవో మీనా, విద్యుత్ ఎఫ్ఎల్ఐ రాజేశం, ఉప సర్పంచ్ రాజేశ్, ఎఫ్‌బీవోలు అనిత, సంఘదీప్, నాయకులు జావీద్ అలీ ఖాన్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి మహిళా ఆర్థికాభివృద్ధి సాధించాలి

- **జెండర్ స్పెషలిస్ట్ రాణి**

కెరమెరి, జనవరి 20: ప్రతి మహిళా ఆర్థికాభివృద్ధి సాధించాలని జెండర్ స్పెషలిస్ట్ రాణి అన్నారు. శనివారం జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో జరిగిన జాతీయ బాలికా వారోత్సవాల్లో భాగంగా మండలంలోని మండల సమాఖ్య కార్యాలయంలో మహిళా సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాణి మాట్లాడుతూ , మహిళా సాధికారత, బేటీ బచావో బేటి పడావో యొక్క ముఖ్య ఉద్దేశాన్ని వివరించారు. మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలనన్నారు. భర్త అతింటి వేధింపులకు గురయ్యే మహిళలు, పనిప్రదేశాల్లో మహిళలు లైంగిక వేధింపులకు గురైతే మహిళా హెల్ప్ లైన్ నంబర్ 181కు ఫోన్ చేయాలని సూచించారు. ఆర్థిక నిపుణుడు సాగర్ మా ట్లాడుతూ.. 10 సంవత్సరాల లోపు ఉన్న ఆడపిల్లలకు సుకన్య సమృద్ధి యోజన ఖాతా తెరిపించాలన్నారు. పొదుపు పథకాలు, సామాజిక రక్షణ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షురాలు రాధ,ఏపీఎం జగదీశ్వర్ మహిళా సభ్యులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా నవోదయ ప్రవేశ పరీక్ష

సిర్పూర్(టీ), జనవరి 20 : మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో శనివారం నిర్వహించిన జవహర్ నవోదయ విద్యాలయం ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. పరీక్షకు మొత్తం 228 విద్యార్థులకు 189 మంది హాజరు కాగా, 39 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు ఎంఈవో సోమయ్య, నవోదయ ప్రవేశ పరీక్ష సీఎస్ సంధ్యారాణిలు పేర్కొన్నారు.

శివ మల్లన్న ఆలయ శుద్ధి

కాగజ్‌నగర్ ఎస్పీఎం కాలనీ, జనవరి 20 : కాగజ్‌నగర్ మండలంలోని పురాతన ఈస్గాం శివ మల్లన్న ఆలయంలో శనివారం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు బీజేపీ నాయకులు ఆలయ శుద్ధి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. పాల్వాయి హరీశ్‌బాబు మాట్లాడా రు. జనవరి 22న అయోధ్యలో బాల రాముని విగ్రహ ప్రతిష్ఠాపన కార్య క్రమం జరగనుందని, అంతకు పూర్వమే అన్ని ఆలయాల్లో శుద్ధీకరణ నిర్వహిం చామని తెలిపారు. ఈ కార్య క్రమంలో జిల్లా భాజపా అధ్యక్షుడు డా. కొత్తపల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ధోని శ్రీశైలం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొంగ సత్యనారాయణ, మండలాధ్యక్షుడు రణ్వీర్ బిశ్వాస్, సర్పంచ్‌లు పుల్ల అశోక్, దోతుల శ్రీనివాస్, జిల్లా అధికార ప్రతినిధి సమీర్ గుప్తా, మాజీ ఎంపీ టీసీలు నూనె సంపత్ కుమార్, అమన గంటి సాంబయ్య, పిర్సింగుల తిరుపతి, లోనారె రవీందర్, తిరుపతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు శ్రమదానం

రెబ్బెన, జనవరి 20: గోలేటిటౌన్‌షిప్ కార్మిక కాలనీలో గల శ్రీ కోదండ రామాలయంలో ఆదివారం ఉదయం విద్యాభారతి విద్యాసంస్థలు తాండూర్ వారి ఆధ్వర్యంలో శ్రమదానం నిర్వహిస్తామని విద్యాసంస్థల యాజమాన్యం శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

హెచ్ఐవీపై అవగాహన

రెబ్బెన, జనవరి 20: రెబ్బెన మండల కేంద్రంలో శనివారం తెలంగాణ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ వారి ఆధ్వర్యంలో డీఎంహెచ్‌వో సహకారంతో జన జాగృతి కళాబృందం వారితో హెచ్ఐవీ ఎయిడ్స్ పై కళాజాత ఆటాపాట రూపంలో అవగాహన కల్పించినట్లు టీం లీడర్ గణేశ్ తెలిపారు. గాయకులు శంకర్, గౌతమ్, గణేశ్, ప్రవళిక పలువురు ఉన్నారు.

రక్తదానం

ఆసిఫాబాద్,జనవరి20 : ఆసిఫాబాద్ రేంజ్ పరిధిలో పనిచేస్తున్న ఇద్దరు అటవీ అధికారులు తీవ్ర రక్తహీనతతో బాధపడుతున్న వ్యక్తికి శనివారం రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. రేంజ్ పరిధిలో పనిచేస్తున్న శిక్షణ అధికారి సాయి చరణ్, బీట్ అధికారి ఆకుల రాజేశ్‌లు పట్టణానికి చెందిన జూల జ్యోతి అని మహిళ రక్తహీనతతో బాధపడుతుందని సామాజిక మాధ్యమం ద్వారా తెలుసుకొని వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకున్నారు. రెండు యూనిట్ల రక్తం అవసరం కాగా ఆమెకు అందజేశారు. సమయానికి రక్తం అందించిన అటవీ అధికారులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బీట్ అధికారి మహేశ్ పాల్గొన్నారు.

అయోధ్య పూజిత అక్షింతలు పంపిణీ

రెబ్బెన, జనవరి 20: అయోధ్యలో ఈ నెల 22న శ్రీ రామచంద్రుని ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలను వంకులం గ్రామంలో పంపణీ చేసినట్లు ఆలయ అర్చకుడు మహేందర్, గ్రామస్థులు పేర్కొన్నారు. మండలంలోని వంకులంలో కోదండ రామాలయంలో శనివారం ఉదయం గ్రామస్తులు అయోధ్య అక్షింతలు పూజలు నిర్వహించి గ్రామంలో ఇంటింటికీ వెళ్లి అందించినట్లు తెలిపారు.

ఘనంగా భీందేవ్ ఉత్సవాలు

సిర్పూర్(యు) భీమ దేవుడి ప్రతిమలతో ఊరేగింపుగా వెళ్తున్న గిరిజనులు

సిర్పూర్(యూ),జనవరి 20: మండలంలోని ప్రెసిడెంట్ గూడ,కాతిగూడ,దేవుగూడతో పాటు తదితర గ్రామాల్లో పుష్యమాసాన్ని పురస్కరించుకొని శనివారం గిరిజను లు అత్యంత భక్తి శ్రద్ధలతో సంస్కృతి, సంప్రదాయాలతో భీమదేవరకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవతామూర్తుల విగ్రహాలతో ఊరేగింపుగా వెళ్లి గంగ స్నానం ఆచరించారు. ఆయా ఆలయాల్లో విగ్రహాల ను ప్రతిష్టించి ప్రత్యేక పూజలు చేశారు. తీరొక్క ధాన్యాలతో నైవేద్యాలను సమర్పించి ప్రత్యేక మొక్కులు తీర్చుకున్నారు. ప్రతీ యేట ఈ భీమదేవరను పూజిస్తే ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉంటారని వారి ప్రగాఢ విశ్వా సం. ఈ పూజా కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు,ఆయా గ్రామాల్లోని గిరిజనులు పాల్గొన్నారు.

దేశ నిర్మాణంలో సైన్స్ విద్యసాధనం కావాలి

ఆసిఫాబాద్, జనవరి 20: దేశ నిర్మాణంలో సైన్స్ విద్యసాధనం కావాలని జిల్లా విద్యాధికారి అశోక్ అన్నారు. ఫరిదాబాద్‌లోని డీబీటీ తిస్టీ ఆర్సీబీ క్యాంపస్‌లో ఈ నెల 17 నుంచి 20 వరకు జరిగిన భారత అంతర్జాతీయ సైన్స్ ఫెస్టివల్‌లో జిల్లా విద్యార్థులు పాల్గొన్నట్లు డీఈవో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ.. ఈ ఫెస్టివల్ ప్రయోగాత్మకంగా అభ్యసనాన్ని ప్రోత్సహిస్తుందని, కీలకమైన అంశాలను ప్రత్యేకించి చెప్పడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ ఫెస్టివల్‌లో జిల్లాలోని వివిధ పాఠశాలలకు చెందిన ప్రవళిక, జి మనీషా, కౌశిక్ ,వర్షిత్, కృష్ణ తేజ, అక్బర్ అలి పాల్గొన్నారు. వీరి వెంట తిరుపతయ్య, లక్ష్మిప్రసన్న, జిల్లా సైన్స్ అధికారి మధుకర్ పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం

ఆసిఫాబాద్, జనవరి20 : లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చేపడుతున్న సేవలు అభినందనీయమని బీఆర్ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి, జడ్పీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు అరిగెల నాగేశ్వరరావు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని లయన్స్ క్లబ్ కార్యాలయ ఆవరణలో చేపట్టిన ఉచిత రక్త పరీక్ష కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 200 పైగా పేదలకు రక్త నమూనాలు చేపట్టి ఉచితంగా వైద్యం చేయించడం చాలా గొప్ప విషయమని తెలిపారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు తారిక్, మాజీ అధ్యక్ష కార్యదర్శులు రమణారెడ్డి ,నాంపల్లి శంకర్, కోట వెంకన్న, సాయిని నర్సింహులు, రావుల వినాయక్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

జీపీల అభివృద్ధికి పటిష్ఠ ప్రణాళిక

ఆసిఫాబాద్, జనవరి 20 : గ్రామపంచాయతీల అభివృద్ధికి పటిష్ఠ ప్రణాళిక రూపొందిస్తున్నట్లు జిల్లా పంచాయతీ అధికారి అహ్మద్ ఓమర్ హుస్సేన్ తెలిపారు. శనివారం పట్టణంలోని పంచాయతీ కార్యాలయం ఆవరణలో 2024–25 కు సంబంధించి అభివృద్ధి ప్రణాళిక రూపకల్పనలో భాగంగా నిర్వహించిన ప్రత్యేక గ్రామసభకు జడ్పీటీసీ అరిగెల నాగేశ్వరరావు హాజరు కాగా డీపీవో అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీల అభివృద్ధి కోసం పటిష్ఠ ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణ ప్రజలు గ్రామసభ దృష్టికి పలు సమస్యలు తీసుకొచ్చారు. సమస్యలు సావధానంగా విన్న అధికారులు పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యుత్ శాఖ ఏఈ సదాశివ్, భగీరథ డిఈ మథీన్, పంచాయతీ ఈవో వంశీకృష్ణ ,సెక్రటరీ రవి, సిబ్బంది సంతోష్, నాగేందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

బాలలతో పనిచేయిస్తే చర్యలు : ఎస్ఐ

దహెగాం, జనవరి20 : బాలలతో పనులు చేయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ముస్కాన్ ఎస్ఐ గంగన్న హెచ్చరించారు. శనివారం మండల కేంద్రంలోని షాపుల్లో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 14 సంత్సరాల లోపు ఉన్న బాలబాలికలతో పనులు చేయించవద్దని చెప్పారు. 14 సంవత్సరాల లోపు పిల్లలు చదువుకోవాలని పేర్కొన్నారు. తల్లితండ్రులు కూడా వారిని చదువుకోవడానికి పంపించాలని సూచించారు. ఈకార్యక్రమంలో సిబ్బం ది పాల్గొన్నారు.

ఆల్టర్నేట్ 11మెన్ కమిటీ సభ్యుడిగా తిరుపతి

రెబ్బెన, జనవరి 20: గోదావరిఖని ఆర్జీ–1 లో గల భాస్కర భవన్‌లో జరిగిన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) కేంద్ర కార్యవర్గ సమావేశంలో ఏఐటీయూసీ గోలేటి బ్రాంచి కార్యదర్శి సోమరపు తిరుపతి ఆల్టర్నేట్ 11మెన్ కమిటీ సభ్యుడిగా ఎంపికైనట్లు ఏఐటీయూసీ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి రాజ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

ఓటరుగా నమోదు చేసుకోండి

గోలేటిలో ఓటరు దరఖాస్తును పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ వేణు

రెబ్బెన, జనవరి 20: 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని అదనపు కలెక్టర్ వేణు స్పష్టం చేశారు. మండలంలో నిర్వహిస్తున్న ఓటరు నమోదు స్పెషల్ క్యాంపెయిన్ సందర్భంగా గోలేటి గ్రామం, గోలేటిటౌన్‌షిప్, పులికుంట గ్రామాల్లో ఉన్న పోలింగ్ కేంద్రాల్లో జరుగుతున్న క్యాంపెయిన్‌ను ఆయన పరిశీలించి పలు సలహాలు, సూచనలు చేశారు. రెండు రోజుల పాటు జరిగే ఈ స్పెషల్ క్యాంపెయిన్‌ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెబ్బెన డిప్యూటీ తహసీల్దార్ వరలక్ష్మిలతో పాటు పలువురు ఉన్నారు.

గిరిజన గ్రామాల్లో వైద్య శిబిరం

కెరమెరి, జనవరి 20 : మండలంలోని కొలాంగూడ(తుమ్మగూడ) గ్రామంలో శనివారం వైద్యశిబిరం నిర్వహించారు. పీఎం జన్‌మన్ కార్యక్రమంలో భాగంగా ఆదిమ గిరిజనుల రక్త నమూనాలను సేకరించి వైద్య పరీక్ష నిర్వహించారు. గ్రామంలోని వ్యక్తుల ఆరోగ్య స్థితిగతులను తెలుసుకొని వైద్యసేవలు అందించారు. ప్రతి ఒక్కరూ వ్యక్తి గత పరిశుభ్రత పాటించాలన్నారు.కార్యక్రమంలో పీహెచ్‌సీ సూపర్‌వైజర్‌లు విజయ్‌కుమార్, వసంత్‌రావ్, శంకర్, మీనా సిబ్బంది సుమలత, సంఘమిత్ర తదితరులు పాల్గొన్నారు.

టీఎస్ యూటీఎఫ్ కమిటీ ఎన్నిక

దహెగాం,జనవరి20: టీఎస్ యూటీఎఫ్ మండల కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షురాలు శాంతికుమారి తెలిపారు.అధ్యక్షుడిగా తులసిరామ్(ఎస్జీటీ),ప్రధానకార్యదర్శి రోహిత్(ఎస్జీటీ),ఉపాధ్యక్షుడిగా అంజయ్య(ఎస్జీటీ)ఉపాధ్యక్షురాలిగా రిజ్వాన(ఎస్వో), కోశాధికారి లక్ష్మణ్,(ఎల్పీ),కార్యదర్శిలుగా శివ(ఎస్జీటీ),భారతి(సీఆర్‌టీ),మధునశ్రీ(పీజీసీఆర్‌టీ),లతో పాటు ఇతర కార్యవర్గసభ్యులు ఎన్నుకున్నారు. ఎన్నికైన కార్యవర్గం ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని తెలిపారు.

కుల వృత్తులను ప్రోత్సహించాలి

దహెగాం, జనవరి20 : అంతరించి పోతు న్న కుల వృత్తులను ప్రోత్సహించాలని మిధాలి కంపెనీ మేనేజర్ డా.బాలాజీ అన్నారు. డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో వెదురు బొంగులతో వివిధ వస్తువుల తయా రి శిక్షణ కేంద్రాన్ని శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సహ జ సిద్ధంగా అభించే వెదురు వస్తువులను వాడడం వల్ల ప్రకృతికి ఏలాంటి నష్టం ఉండదన్నారు. ఈ శిక్షణను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ అమర్, టూరిజం జిల్లా అధికారి రామకృష్ణ, మేదరి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాకాల శ్రీనివాస్, కోశాధికారి దీకొండ సత్యనారాయణ పాల్గొన్నారు.

సొంత ఖర్చులతో మరుగుదొడ్డి నిర్మాణం

దహెగాం, జనవరి 20 : మండలంలోని దుబ్బగూడ ప్రాథమిక పాఠశాలలో పంజాల శ్రీనివాస్‌గౌడ్(పీసీ) తన సొంత ఖర్చులతో మరుగుదొడ్డిని నిర్మించి శనివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల సౌకర్యం కోసం తన తండ్రి పంజాల మొండి జ్ఞాపకార్థం మరుగుదొడ్డిని నిర్మించారు. ఈ నిర్మాణం కోసం పరోక్షంగా సహకరించిన బీబ్రా సర్పంచ్ బండ కృష్ణమూర్తి,కోత్మీర్ సర్పంచ్ తరున్నం సల్తానలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రధానోపాధ్యాయిని సృజన, జయందర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9160900024/9